జన నేతకు శుభాకాంక్షల వెల్లువ

- ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్‌లు కట్ చేసి.. స్వీట్లు, పండ్లు పంపిణీ
- పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు

కృష్ణకాలనీ/రేగొండ/కాటారం/మల్హర్/టేకుమట్ల/పలిమెల/గణపురం/చిట్యాల/ములుగురూరల్/ఏటూరునాగారం/మంగపేట/వెంకటాపురం (నూగూరు)/ గోవిందరావుపేట, ఫిబ్రవరి 17 : జన హృదయ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆస్పత్రులు, వృద్ధాశ్రమాల్లో స్వీట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఇందులో భాగంగా భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, మున్సిపల్ చైర్ పర్సన్ సిగ్గం వెంకటరాణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, అర్బన్ ప్రధాన కార్యదర్శి బీబీచారి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు పటేల్, కొత్త హరిబాబు, మాడ హరీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రేగొండ, గోరికొత్తపల్లి మండలాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు అంకం రాజేందర్, సంతోష్ ఆధ్వర్యంలో వేడుకలు జరుగగా, జడ్పీటీసీ సాయిని విజయ, పీఏసీఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞన్‌రావు, వైస్ చైర్మన్ సామాల పాపిరెడ్డి, నాయకులు కొల్గూరి రాజేశ్వర్‌రావు, కోలెపాక భిక్షపతి, రూపిరెడ్డి చంద్రారెడ్డి, పబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాటారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట జనార్దన్, యూత్ మండలాధ్యక్షుడు రామిళ్ల కిరణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు ఉప్పు సంతోష్, నాయకులు పాల్గొన్నారు. అలాగే మల్హర్ మండలం తాడిచెర్లలో నిర్వహించే వేడుకల్లో ఎంపీటీసీ రావుల కల్పనా మొగిలి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్క సూర్యప్రకాష్‌రావు, మధుసూదన్, సత్యనారాయణ, రాజేశ్వర్‌రావు, బాపు, బాలయ్య, సదానందం, రాజేశ్వం తదితరులు పాల్గొన్నారు. టేకుమట్ల మండల కేంద్రంలో చేపట్టిన వేడుకల్లో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్ల రవి, కూర సురేందర్‌రెడ్డి, ఐలయ్య, కొలిపాక రాజయ్య తదితరులు పాల్గొన్నారు. పలిమెల మండలంలో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, అలం సత్యనారాయణ, మడే సుక్కమ్మ, బొచ్చు తిరుపతి, పెద్దింటి మల్లయ్య, పాగె సడవళి, మట్టి కిషోర్, పోచమల్లు, కిష్టయ్య, రమేశ్, సుధాకర్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : కేక్ కట్ చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్ నాగజ్యోతి

గణపురం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి అల్లూరి శ్రీనివాస్, మారగాని సరస్వతీ శ్రీనివాస్, చెన్నూరి రమాదేవీమధూకర్, దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన్‌రావు, తోట మానసా శ్రీనివాస్, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చిట్యాలలో నిర్వహించిన వేడుకల్లో పార్టీ మండలాధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, కొత్తూరి రాజిరెడ్డి, ఏరుకొండ రాజేందర్ గౌడ్, ఈర్ల మల్లక్క, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. కేసీఆర్ తన పుట్టిన రోజు కానుకగా ములుగును జిల్లాగా ఏర్పాటు చేశారని నాగజ్యోతి అన్నారు. పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్‌కుమార్, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, దాసరి రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, వేములపల్లి భిక్షపతి, ఆకుతోట చంద్రమౌళి, కోగిల మహేశ్, దూడబోయిన మహేందర్, బైకాని ఓదెలు, కాసీం, గరిగె రఘు తదితరులు పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం సామాజిక వైద్యశాలలో రోగులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కూనూరు అశోక్, జిల్లా కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, ఎంపీపీ అంతటి విజయ, వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, నాయకులు తుమ్మ మల్లారెడ్డి, కూనూరు మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట మండల పార్టీ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కస్తూర్బా వృద్ధాశ్రమం, కమలాపురం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, కుర్బాన్‌అలీ, పప్పు వెంకటిరెడ్డి, గోస్కుల లక్ష్మి, నర్రా శ్రీధర్, చిట్టిమల్ల సమ్మయ్య, చల్లగురుగుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండలంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంపా రాంబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా, ప్రధానకార్యదర్శి పిల్లా రనెట్టి మురళి, డర్రా దామోదర్, పెనుమచ్చ మాధురి, గూడ వర్తి నర్సింహమూర్తి, వేల్పూరి లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం పస్రాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించి రక్తదానం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ వెలిశాల స్వరూప, మండల ప్రధాన కార్యదర్శి నర్సింహనాయక్, పూర్ణచందర్, అకినేపల్లి రమేశ్, ఈసం సమ్మయ్య, గూడూరు శ్రీనివాస్‌రావు, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : కేక్‌కట్ చేస్తున్న కళ్లెపు శోభ, వెంకటరాణి తదితరులు

టేకుమట్లలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చెల్పూర్ ఉన్నత పాఠశాలలో పాఠాలు బోధిస్తున్న కలెక్టర్ భవేష్ మిశ్రా

మెరుగైన ఫలితాలే భవిష్యత్‌కు మూలం

గణపురం, ఫిబ్రవరి 17 : పదో తరగతిలో సాధించే ఫలితాలే విద్యార్థుల భవిష్యత్‌కు మూలమని కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు. శనివారం మండలంలోని చెల్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను ఆయన సందర్శించి టెన్త్ విద్యార్థులకు భౌతికశాస్త్రం బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువుతో పాటు విద్యార్థికి నాలెడ్జ్ ఎంతో అవసరమన్నారు. ఇందుకు అనుగుణంగా మేథోశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఏ సబ్జెక్టులో వెనుకబడ్డారో దానిని ఒకటికి పదిసార్లు చదవాలన్నారు. ప్రతిరోజూ విలువైనా సమయాన్ని చదువుకు ఉపయోగిస్తే పదిలో మెరుగైన ఫలితాలు సాధిస్తారన్నారు. మార్చిలో పరీక్షలు ఉన్నందున విద్యార్థులు ఏఏ సబ్జెక్టులో వెనుబడి ఉన్నారో గుర్తించి వారికి మెళకువలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డీఈవో రాంకుమార్, సెక్టోరియల్ అధికారి కిషన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు రుణ లక్ష్యసాధనకు కృషి చేయాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 17: రుణ లక్ష్యసాధనకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, అధికారులతో ఆయన కో-ఆర్డినేషన్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో పంట రుణాలు, ఎంఎస్ఎంఈ, హౌసింగ్, ఎడ్యుకేషనల్ రుణాల్లో ఎలాంటి జాప్యం లేకుండా లబ్ధిదారులకు అందజేయాలన్నారు. రికవరీ శాతాన్ని పెంచేందుకు అధికారులు గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రుణాలు పెంచుతూ అత్యధికంగా నిరుపేదలకు బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా 2024-25 వార్షిక రుణ ప్రణాళికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీఐ ఎల్డీవో అలీబాబా, నాబార్డ్ ఏజీఎం రవి, ఎల్డీఎం తిరుపతి, బ్యాంకు అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని కానిస్టేబుల్ మృతి

కోటేశ్వర్‌రావు(ఫైల్)

ములుగు రూరల్, ఫిబ్రవరి 17 : ఆర్టీసీ బస్సు ఢీకొని కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన ములుగు జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. వాజేడు మండలం పెద్ద గొల్లగూడెంకకు చెందిన పోడెం కోటేశ్వర్‌రావు (40) ములుగు ఎస్పీ కార్యాలయంలో ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ములుగు ప్రభుత్వ దవాఖాన నుంచి బండారుపల్లి రోడ్డు వైపు బైక్‌పై యూటర్న్ తీసుకుంటుండగా హనుమకొండ నుంచి మేడారానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. తీవ్రగాయాలైన కోటేశ్వర్‌రావును పక్కనే ఉన్న దవాఖానకు తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందాడు.

మేడారానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలి

పలిమెల, ఫిబ్రవరి17 : మేడారం జాతరకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడారు. పలిమెల మండలంతో పాటు మహదేవపూర్, కన్నాయిగూడెం మండలాలు, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల భక్తులు పలిమెల మండలం మీదుగా రాకపోకలు సాగిస్తుంటారన్నారు. మండలం నుంచి మూడు రూట్లు ఉండగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందిగా ఉందన్నారు. అలాగే చెట్ల కొమ్మలు రోడ్లను కమ్మేశాయని, వాటిని తొలగించి రహదారులకు మరమ్మత్తులు చేయాలన్నారు. సమావేశంలో మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

21 నుంచి అథ్లెటిక్స్, హ్యాండ్‌బాల్ ఎంపిక ట్రయల్స్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 17 : హైదరాబాద్‌లోని బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ, అర్టిల్లరీ సెంటర్‌లో అథ్లెటిక్స్ హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ విభాగాల్లో అడ్మిషన్స్ పొందేందుకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈనెల 21 నుండి 27 ఎంపిక ట్రయల్స్ నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి సీహెచ్ రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్ స్పోర్ట్స్ విభాగాల్లో శారీరక సామర్థ్యం, నైపుణ్య పరీక్షలుంటాయన్నారు. అదనంగా బోర్డు ఆఫ్ ఆఫీసర్స్ కింద మెడికల్ పరీక్షలుంటాయన్నారు. క్రీడల్లో పాల్గొనే బాలురు 8 నుంచి 14 ఏండ్ల లోపు ఉండాలన్నారు. ఏదైనా పాఠశాలలో 9వ తరగతి పాసై ఉండి ఇంగ్లిష్, హిందీ భాషల్లో పరిజ్ఞానరం ఉండాలన్నారు. ఈ ఎంపిక ట్రయల్స్ ప్రతి రోజూ ఉదయం 8 నుంచి సాయంత్ర 5 గంటల వరకు ఉంటాయన్నారు.

పూరేడుగుట్ట జాతర పనుల పరిశీలన

చిట్యాల, ఫిబ్రవరి 17 : మండలంలోని వెంచరామి గ్రామ శివారులో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే పూరేడుగుట్ట సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం పనులను జడ్పీ సీఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి శనివారం సందర్శించారు. విద్యుత్, మంచినీటి సరఫరా, స్నాన వాటికలు, శానిటేషన్, పార్కింగ్ తదితర పనులను పరిశీలించారు. మిగిలిన పనులు ఆదివారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అనంతరం వెంచరామి నర్సరీని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆమె వెంట ఎంపీడీవో రామయ్య, పీఆర్ ఏఈ తిరుపతి, మిషన్ భగీరథ ఏఈ రంజిత్, పంచాయతీ కార్యదర్శి ఇయాజ్ ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కాటారం, ఫిబ్రవరి17 : మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఎంపీడీవో అడ్డూరి బాబు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. రెండు రోజుల క్రితం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఆయన శనివారం ఎంపీవో ఉపేంద్రయ్యతో కలిసి జీపీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్‌లైన్ల లీకేజీలకు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ఈజీఎస్ పనులకు అధిక సంఖ్యలో కూలీలు హాజరయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యదర్శులు షఫీర్‌ఖాన్, ఉమాదేవి, మల్లికార్జున్, కరుణాకర్, నాగరాజు, రాజశేఖర్, వేణు, శ్రీనివాస్, సురేశ్, రజిత, జ్యోత్స్న, సునీత, నవ్య, అపర్ణ, దేవేందర్ పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు పత్తి కొనుగోళ్లు బంద్

కాటారం, ఫిబ్రవరి17 : కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో రుద్ర జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో నేటి నుంచి మూడు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ కమిటీ ఇన్‌చార్జి ప్రసాదరావు, ఏఎంసీ కార్యదర్శి లా షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీసీఐ సెంటర్‌లో పత్తి నిల్వలు పెరిగి దిగుమతి చేయడానికి స్థలం లేనందున పత్తి జిన్నింగ్ చేసే మూడు రోజులు పత్తి కొనుగోళ్లు నిలిపివేయనున్నట్లు సీసీఐ కేంద్రం ఇన్‌చార్జి అభయ్ ప్రతాప్ సింగ్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. 21 నుంచి పత్తి కొనుగోళ్లు జరుగుతాయన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ములుగురూరల్, ఫిబ్రవరి17 : రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని జంగాలపల్లి జాతీయ రహదారిపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కోడూరి వినోద (55) శుక్రవారం రాత్రి రోడ్డు దాటుతుండగా మేడారం నుంచి హనుమకొండకు వెళ్లే ప్రైవేట్ వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆమెను ములుగు దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు వైద్యులు రెఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందింది. కాగా, ఢీకొట్టిన వాహనం ఆగకుండా వస్తున్న క్రమంలో స్థానికుల సమాచారంతో ఎస్సై వెంకటేశ్వర్ ములుగులో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. కాగా, విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క కుమారుడు సూర్య శనివారం గ్రామానికి చేరుకొని వినోద కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

గ్రామ పంచాయతీ ట్రాక్టర్ అపహరణ

ఏటూరునాగారం, ఫిబ్రవరి 17 : మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో పాటు ట్రాలీ శుక్రవారం రాత్రి అపహరణకు గురైంది. వివరాలిలా ఉన్నాయి.. గ్రామంలో పని చేయించిన అనంతరం డ్రైవర్ ట్రాక్టర్‌ను జీపీ ఎదుట నిలిపాడు. శనివారం తెల్లవారు జామున సిబ్బంది విధులకు వెళ్లగా ట్రాక్టర్ కనిపించక పోవడంతో గ్రామంలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో జీపీ కార్యదర్శి కృష్ణారావు ఫిర్యాదు చేసినట్లు ప్రత్యేకాధికారి ఖాజామొయినుద్దీన్ తెలిపారు.

నిఘా డొల్ల!

- మేడారంలో సీసీ కెమెరాలున్నా భద్రత కరువు
- కొబ్బరి దుకాణంలో రూ.11.42 లక్షలు చోరీ
- గద్దెల సమీపంలో జరిగినా దొరకని దొంగలు
- ఆందోళన చెందుతున్న వ్యాపారులు

తాడ్వాయి, ఫిబ్రవరి 17 : మేడారం మహా జాతర నిఘా నీడలో ఉందని పోలీస్ అధికారులు చెప్తున్నా అదంతా డొల్లే నని అర్థమవుతున్నది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేశామని చెప్తున్నా ఇటీవల జరుగుతున్న దొంగతనాలు వారికి సవాల్‌గా మారాయి. గురువారం రాత్రి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అతి సమీపంలో, గద్దెలకు ఎదురుగా ఉన్న కొబ్బరికాయల దుకాణంలో భారీ దొంగతనం జరిగింది. 500 సీసీ కెమెరాలున్నా లతో నిఘా ఏర్పాటు చేశామని పోలీసులు చెప్తున్నప్పటికీ దొంగలను గుర్తించలేని పరిస్థితి. గద్దెలపై దొంగతనాలను నిరోధించడానికి నిఘా నేత్రాలతో పాటు సీసీఎస్ పోలీసులు విధులు నిర్వర్తిస్తున్నారు. అయినా, భక్తులు అమ్మవార్లను దర్శించుకునే క్రమంలో దొంగలు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కొంతమంది పనేనని తెలుస్తున్నది. కాగా, అనుమానితులు కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. భద్రత ఇలానే ఉంటే జాతర నాలుగు రోజుల పరిస్థితి ఏంటని చిరు వ్యాపారులు, భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొబ్బరి దుకాణంలో చోరీ

గద్దెలకు సమీపంలోని కొబ్బరికాయల దుకాణంలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. మేడారానికి చెందిన సిద్దబోయిన అనిల్ అమ్మవార్ల ప్రధాన గేట్‌కు సమీపంలో కొబ్బరి కాయలు దుకాణం ఏర్పాటు చేశాడు. రోజులాగానే రాత్రి పదకొండు గంటల సమయంలో షాప్‌కు తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయాడు. షాప్ వెనకాల ఉన్న రేకుల తలుపులను పగులగొట్టి రూ.11.42లక్షలు ఎత్తుకెళ్లారు. ఉదయం షాప్ తీసేందుకు వచ్చిన అనిల్ చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పస్రా సీఐ శంకర్ సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు

కేసుల పరిష్కారానికి కృషిచేయాలి

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 17 : జిల్లా కోర్టు ప్రాంగణాల్లో మార్చి 9న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధాన న్యాయమూర్తి పీ నారాయణబాబు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించగా పోలీస్, వివిధ శాఖల అధికారులు హాజరుకాగా ఆయన మాట్లాడారు. అనివార్య కారణాలతో వివిధ కేసుల్లో చిక్కుకున్న వారు లోక్ అదాలత్‌లో కేసు పరిష్కరించుకోవాలన్నారు. చిన్నచిన్న తగాదాలను పెద్దవిగా చేసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. రాజీ మార్గంతో విలువైన సమయం వృథా కాదని, డబ్బులు కూడా పొదుపవుతాయన్నారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్, డిజాస్టర్ మేనేజ్మెంట్‌కు సంబంధించిన కేసులు ప్రతిరోజూ పరిష్కరించనున్నట్లు చెప్పారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులు అంతిమ తీర్పులుగా ఉంటాయని, అప్పీల్ కూడా ఉండదన్నారు. ఇంతకుముందు కోర్టు ఫీజు చెల్లిస్తే తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే జయరాంరెడ్డి, జూనియర్ సివిల్ జడ్జి ఎన్ రామచంద్రరావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జీ అఖిల, ఏఎస్పీ నరేశ్‌కుమార్ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి

కాళేశ్వరం, ఫిబ్రవరి 17 : మహదేవపూర్ మండలం చండ్రుపల్లి వాగు వద్ద అలం సమ్మయ్య (46) మృతిచెంది ఉన్నాడు. చండ్రుపల్లి వాగు వద్ద ఉదయం చేలకు వెళ్తున్న వారు చూసి ఎస్సై భవానీ సేన్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న ఎస్సై మృతదేహాన్ని పరిశీలించి మహదేవపూర్ ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకే 'భరోసా'

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

భరోసా సెంటర్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 17: మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచేందుకు, బాధితులకు అండగా ఉండేందుకే జిల్లా కేంద్రంలో భరోసా సెంటర్ ప్రారంభిస్తున్నామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శనివారం సింగరేణి భవనంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన భరోసా సెంటర్‌ను ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత మహిళలకు, బాలలకు భరోసా కేంద్రం అన్ని రకాల సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్స్ సేఫ్టింగ్ పర్య వేక్షణలో షీ టీమ్స్, భరోసా కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. మోస పోయిన బాధితులకు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుందని, ఫోక్సో, లైంగికదాడి, క్రైమ్ వంటి ఉమెన్స్‌కు సంబంధించిన కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు భరోసా సెంటర్‌కు బదిలీ చేయనున్నట్లు చెప్పారు. అలాగే బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఏ నరేశ్‌కుమార్, భూపాలపల్లి, కాటారం వర్టికల్ డీఎస్పీలు ఏ సంపత్ రావు, జీ రామ్మోహన్‌రెడ్డి, నారాయణ నాయక్, భరోసా సెంటర్ ఇన్‌చార్జి సీఐ అజయ్ కుమార్ పాల్గొన్నారు.

తన్మయత్వంతో తల్లులకు మొక్కులు

సమ్మక్క గద్దెను మొక్కుతున్న ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్

తాడ్వాయి, ఫిబ్రవరి17 : సమ్మక్క-సారమ్మలకు భక్తులు తన్మయత్వంతో తనివితీర మొక్కులు చెల్లిస్తున్నారు. మహా జాతర ప్రారంభానికి ముందే మేడారం జన సంద్రంగా మారుతున్నది. శనివారం మధ్యాహ్నం వరకు సాధారణంగా ఉన్న భక్తులు మధ్యాహ్నం తర్వాత పోటెత్తారు. దీంతో జాతర పరిసరాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచి ప్రారంభమైన మొక్కులు రాత్రి వరకు కొనసాగుతూనే ఉన్నాయి. జంపన్నవాగులో పుణ్య స్నానాలు చేసి తల్లులకు మొక్కులు చెల్లించారు.

వనదేవతలను దర్శించుకున్న ప్రభుత్వ సలహాదారు

వనదేవతలను ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ దర్శించుకున్నారు. ఆయనకు దేవాదాయశాఖ అధికారులు, అమ్మవార్ల పూజారులు స్వాగతం పలికి తల్లుల గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మకు పూజలు చేశారు.

మేడారంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

తాడ్వాయి, ఫిబ్రవరి 17 : మేడారం పరిసరాల్లో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలు విక్రయించే షాపులపై శనివారం ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వారు నిషేధించిన ఫుడ్ కలర్లతో తయారు చేసిన పీచు మిఠాయి ప్యాకెట్లను జాతరలో భక్తులకు విక్రయిస్తున్నారని గుర్తించినట్లు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రోహిత్‌రెడ్డి, అసిస్టెంట్ కంట్రోలర్ అమృత తెలిపారు. వారి నుంచి రూ.10 వేల విలువైన పీచు మిఠాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు వారు చెప్పారు.

రామప్పలో మేడారం భక్తుల సందడి

రామప్పలో విద్యార్థులు

వెంకటాపూర్, ఫిబ్రవరి 17 : రామప్ప దేవాలయం శనివారం పర్యాటకులు, విద్యార్థులు, మేడారం భక్తులతో సందడిగా మారింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 20 వేల మంది పర్యాటకులు, పలువురు అధికారులు, కెనడా దేశస్తులు వచ్చారు. ఈ సందర్భంగా రామలింగేశ్వరుడిని దర్శించుకోగా వారికి పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. అనంతరం రామప్ప సరస్సు